


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS


irspublications12@gmail.com

సంపుటి: 01 | అనంతపురం | సంచిక : 278 | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## మంత్రాలయం వద్ద విషాద యాత్ర

- ఢీకొన్న వాహనాలు...
- ఎనిమిది ప్రాణాలు బలి
- కర్ణాటక యాత్రికులే మృతులు
- ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి
- బాధితులకు ఆర్థిక సాయం ప్రకటింపు



**మంత్రాలయం –సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :**

కర్నూలు జిల్లా మంత్రాలయం సమీపంలో జరిగిన ఘోర రహదారి ప్రమాదం ఎనిమిది కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. గురువారం తెల్లవారుజామున మంత్రాలయం మండలం చిలకలడోన సమీపంలో యాత్రికులతో వెళ్తున్న బొలెరో వాహనం ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌మంగళూరు ప్రాంతం నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం మంత్రాలయానికి బయలుదేరిన యాత్రికులు బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్నారు.

- మిగతా 2లో.

# కాకినాడ సెజ్‌లో భారీ పెట్టుబడి

- కొత్త పరిశ్రమకు శ్రీకారం
- రూ. 700 కోట్లతో గ్రీన్ కోక్ ఎనర్జీ
- ఉపాధికి ఊతం
- వెయ్యి మందికి ప్రత్యక్ష
- మరెంతో మందికి పరోక్ష ఉపాధి




**కాకినాడ –సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :**

రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈ క్రమంలో కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలో మరో భారీ పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. చెన్నైకు చెందిన గ్రీన్ కోక్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 700 కోట్ల పెట్టుబడితో పరిశ్రమను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు గ్రీన్ కోక్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సంస్థ ప్రతినిధులు నటరాజన్, రామ్‌రెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ పరిశ్రమలో ఉక్కు తయారీలో ఉపయోగించే మెటలర్జికల్ కోక్‌ను ఉత్పత్తి చేయనున్నారు.

- మిగతా 2లో..

## నారీ శక్తి వందన్ అధినియం చరిత్రాత్మక ముందడుగు



- మహిళా సాధికారతకు బలమైన పునాది
- 33 శాతం రిజర్వేషన్లతో మహిళలకు సముచిత స్థానం
- మాటలతో కాదు చేతలతో మద్దతు ఇచ్చే పార్టీ జనసేన
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి –సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :**


ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం సవరణ బిల్లు' చరిత్రాత్మక ముందడుగు అని ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పట్ల తమ నిబద్ధత స్పష్టమని ఆయన పేర్కొన్నారు. సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యం కోసం జనసేన పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

- మిగతా 2లో..

## మహిళల సాధికారతే వికసిత భారత్ లక్ష్యం: నరేంద్ర మోదీ

- దేశ చరిత్రలో మహత్తర ఘట్టం
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు
- మహిళా రిజర్వేషన్‌కు అన్ని పార్టీల మద్దతు కోరిన ప్రధాని
- రాజకీయాలకు అతీతంగా బిల్లును ఆమోదించాలని పిలుపు





**న్యూఢిల్లీ –సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం విశదంగా ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇది అత్యంత కీలకమైన ఘట్టమని, మహిళల సాధికారతకు ఇది దారితీసే చారిత్రక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలానుగుణంగా దేశం మారాల్సిన అవసరం ఉందన్నారు. వాస్తవానికి ఈ బిల్లును మూడు దశాబ్దాల కిందటే ఆమోదించాల్సిందని తెలిపారు. దేశానికి సరికొత్త దిశను చూపించే ప్రయత్నమే ఈ బిల్లు అని, దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు అధికారం ఇవ్వడం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. 'వికసిత భారత్ అంటే కేవలం మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాదు. మహిళలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే అసలు లక్ష్యం. మహిళలకు నిర్ణయాధికారం ఇస్తే దేశానికి కొత్త దిశ లభిస్తుంది' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ బిల్లులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ స్థాయిలో మహిళా రిజర్వేషన్లకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినప్పటికీ, ఉన్నత చట్టసభల్లో మాత్రం బిల్లును అడ్డుకోవడం సరికాదన్నారు.

- మిగతా 2లో.

## హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం

**అమరావతి –సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :**

రాష్ట్రంలో హిందూ ధర్మ పరిరక్షణతో పాటు ధార్మిక కార్యక్రమాల విస్తరణకు ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తామని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు వీహెచ్‌పీ ప్రముఖ నేతలు గురువారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో గోసంరక్షణ, దేవాలయ భూముల పరిరక్షణ, పురాతన ఆలయాల పునరుద్ధరణ వంటి అంశాలను వీహెచ్‌పీ ప్రతినిధులు .

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తాం

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**అమరావతి–సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సమగ్ర కార్యాచరణ చేపట్టాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖల ఉన్నతాధికారుల తో గురువారం అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణయాలు వెల్లడిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. చిన్నతరహా మరమ్మతులు, అవసరమైన సదుపాయాల కల్పన వంటి పనులను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు (ఎస్ఎంసీలు) అప్పగించి, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా లీకేజీలకు అడ్డుకట్ట వేయడం, తాగునీటి వసతి, శుభ్రమైన మరుగుదొడ్లు, పాఠశాల భవనాల పెయింటింగ్ వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకోవాలని చెప్పారు. అయితే మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం వంటి ప్రధాన పనులను రాష్ట్ర పాఠశాల మౌలిక సదుపాయాల సంస్థ ద్వారానే చేపట్టాలని స్పష్టం చేశారు.

- మిగతా 2లో..



# మహిళల సాధికారతే వికసిత భారత్ లక్ష్యం: నరేంద్ర మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలకే భవిష్యత్తు ఉంటుందని వ్యాఖ్యానించారు. మహిళల్లో రాజకీయ చైతన్యం గణనీయంగా పెరిగిందని, వారు ఇప్పుడు ఉన్నత స్థాయిలోనూ తమ భాగస్వామ్యాన్ని కోరుతున్నారని తెలిపారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, ఆ తరువాత ఇతర వర్గాల కోటాలపై చర్చించవచ్చని సూచించారు. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమవద్దని, ఇది మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు మాత్రమేనని అన్నారు. మూడు దశాబ్దాలుగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని గుర్తుచేశారు. 'పార్లమెంట్‌పై నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధానమంత్రి పదవి దక్కింది. తప్పకుండా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తాం. ఈ బిల్లుపై ఎలాంటి తప్పుడు ప్రచారం చేయవద్దు' అని ఆయన పేర్కొన్నారు. దేశ సమగ్రతపై కూడా ప్రధానమంత్రి దృష్టి సారించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశం ఒకటేనని, ఉత్తర--దక్షిణ భేదాలు ఉండవని స్పష్టం చేశారు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును త్వరితగతిన ఆమోదించాలని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఈ బిల్లుకు వ్యక్తిగత కీర్తి అవసరం లేదని, అన్ని పార్టీల సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మంత్రాలయం వద్ద విషాద యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గమ్యానికి చేరుకునేలోపే చిలకలడోన వద్ద వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావం తీవ్రంగా ఉండటంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక బాలిక ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా పోలీసు అధికారి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, వాహన డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి ప్రాథమిక కారణమై ఉండవచ్చని తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలనున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు, క్షతగాత్రులకు యాభై వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనతో మంత్రాలయం ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. యాత్రికుల భద్రతపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కాకినాడ సెజ్‌లో భారీ పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఏవీ నగరం సమీపంలో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. పరిశ్రమ స్థాపనతో సుమారు వెయ్యి మందికి ప్రత్యక్షంగా, మరో వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీని ద్వారా కాకినాడ జిల్లా తొండంగి, ఉప్పాడ మండలాల్లో పారిశ్రామిక కార్యకలాపాలు మరింత విస్తరించనున్నాయని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల అనకాపల్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం దీనికి నిదర్శనం. అదే దిశగా కాకినాడలో కూడా వరుసగా పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిలో ఔషధ, పోర్టు రంగాలకు చెందిన పలు పరిశ్రమలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన లైఫియస్ ఫార్మా పరిశ్రమ ప్రారంభమైంది. తాజాగా గ్రీన్ కోక్ ఎనర్జీ సంస్థ రాకతో కాకినాడ ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందనుంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు కల్పిస్తూ మరిన్ని సంస్థలను ఆకర్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మరిన్ని భారీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# నారీ శక్తి వందన్ అధినియం చరిత్రాత్మక ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు సమాజానికి పునాది అని, కుటుంబ నిర్మాణం నుంచి దేశ నిర్మాణం వరకు వారి పాత్ర అమూల్యమని పవన్ కళ్యాణ్ అన్నారు. మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుందని, ఇది కొత్త హక్కులు ఇవ్వడం కాకుండా వారికి న్యాయంగా దక్కాల్సిన వాటిని తిరిగి ఇవ్వడమేనని వ్యాఖ్యానించారు. 'బలమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారు. బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. ఇకపై నారీ శక్తి కేవలం నినాదం కాదు, మన నాగరికతకు బలమైన ఆధారం' అని ఆయన పేర్కొన్నారు. న్యాయమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశ నిర్మాణానికి ఈ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో భారత మహిళలు సాధిస్తున్న విజయాలను ఆయన ప్రశంసించారు. చెస్‌లో ప్రపంచ స్థాయికి చేరిన ఆర్. వైశాలి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతు కరిధాల్, ఒలింపిక్ క్రీడాకారిణులు పీవీ సింధు, మీరాబాయి చాను, బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్ వంటి వారు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి మహనీయుల సేవలను పవన్ కళ్యాణ్ స్మరించారు. ప్రతిభకు అవకాశం కలిస్తే మహిళలు నాయకత్వం వహించి దేశానికి దిశానిర్దేశం చేస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తాం: మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం '3-స్టార్' స్థాయి మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఉన్న 60 పాఠశాలల్లో '5-స్టార్' సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల పెంపుపై కూడా మంత్రి గట్టిగా దృష్టి సారించారు. ఇందుకోసం 'డోర్ టు డోర్' ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలని సూచించారు. ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో కనీసం 10 శాతం అడ్మిషన్లు పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, డ్రాపవుట్లను పూర్తిగా నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇటీవలి కాలంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మంత్రి ప్రశంసించారు. అలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం ద్వారా సత్కరించాలని, వారి విజయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను పెంపొందించడంలో ఈ నిర్ణయాలు కీలక మైలురాయిగా నిలుస్తాయని భావిస్తున్నారు.


# హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం - వీహెచ్‌పీ

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయాల నిర్వహణలో సమగ్ర మార్పులు తీసుకురావాలని సూచించిన వీహెచ్‌పీ నేతలు, ఆలయాలను కేవలం పూజా స్థలాలుగా కాకుండా ధార్మిక ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అభిప్రాయపడ్డారు. ఆలయ భూములపై ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. దీర్ఘకాలిక లీజు విధానంలో మార్పులు చేసి, అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని పరిరక్షించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో హిందువులపై నమోదైన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కూడా వీహెచ్‌పీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ధార్మిక సంస్థల ప్రతినిధులు, పీఠాధిపతులు, ఆధ్యాత్మిక ప్రముఖులతో కూడిన ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేయాలని సూచించారు. వీహెచ్‌పీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వ కాలంలో హిందూ భక్తులపై నమోదైన అక్రమ కేసులను పరిశీలించి తొలగిస్తామని హామీ ఇచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. వీహెచ్‌పీ చేపట్టే ధార్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మంత్రి ని కలిసిన వారిలో వీహెచ్‌పీ భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, పారిశ్రామికవేత్త దొరస్వామి, ఏపీ వీహెచ్‌పీ కోశాధ్యక్షుడు వలిపర్తి దుర్గా ప్రసాద్ రాజు, ఏపీ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ రాష్ట్రంలో ధార్మిక అంశాలపై భవిష్యత్తులో తీసుకునే చర్యలకు మార్గదర్శకంగా నిలిచే అవకాశముందని భావిస్తున్నారు.

# సింగపూర్ పర్యటనకు ఏపీ మంత్రుల బృందం

## - ఉత్తమ పాలనపై అధ్యయనం



**అమరావతి -సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :** రాష్ట్రంలో పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో అత్యుత్తమ విధానాలను అమలు చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రానికి చెందిన 9 మంది మంత్రుల బృందం ఈ నెల 21 నుంచి 27 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్‌లో అమలవుతున్న ఆధునాతన పాలనా విధానం, శాంతిభద్రతల నిర్వహణ, రోడ్ల నిర్మాణం, పట్టణాభివృద్ధి, పర్యాటక రంగ అభివృద్ధి వంటి అంశాలను మంత్రులు సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. అక్కడి విజయవంతమైన నమూనాలను పరిశీలించి, వాటిని ఆంధ్రప్రదేశ్‌లో ఎలా అమలు చేయవచ్చో అధ్యయనం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం మంత్రుల బృందంతో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు. పర్యటనను సాధారణ కార్యక్రమంగా కాకుండా, ఫలితాలపై దృష్టి పెట్టిన అధ్యయన యాత్రగా మలచాలని ఆయన సూచించారు. సింగపూర్‌లో అమలవుతున్న విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి, రాష్ట్రానికి అనుకూలమైన అంశాలను గుర్తించాలని మంత్రులకు సూచించారు. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, జనార్దన్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సింగపూర్‌లో నేర్చుకున్న ఉత్తమ విధానాలను రాష్ట్రానికి తిరిగి వచ్చిన అనంతరం సమగ్ర నివేదిక రూపంలో సమర్పించి, వాటి అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. సింగపూర్ తరహాలో మెరుగైన పాలన, నాణ్యమైన మౌలిక వసతులు, ప్రపంచ స్థాయి పర్యాటక అభివృద్ధిని రాష్ట్రంలో తీసుకురావడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# స్వీయ జనగణనకు సీఎం చంద్రబాబు శ్రీకారం

## - ప్రజల భాగస్వామ్యానికి పిలుపు



**అమరావతి -సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :** రాష్ట్రంలో ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీకారం చుట్టారు. హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్ ప్రక్రియలో భాగంగా తొలి వ్యక్తిగా తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమరావతిలోని తన నివాసంలో వెబ్‌సైట్ ద్వారా సీఎం తన వ్యక్తిగత వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏపీ జనగణన డైరెక్టర్ జె. నివాస్ స్వీయ నమోదు ప్రక్రియపై ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ స్వీయ జనగణనలో ప్రజలు ఈ నెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా తమ ఇళ్ల వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం మే 1 నుంచి 30 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమానంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబాన్ని ప్రాథమిక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా జనగణన కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా జనగణన నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుందని సీఎం తెలిపారు. ఇది కేవలం గణాంకాల సేకరణ మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలకు పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని సీఎం వివరించారు. మొదటి దశలో ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతుండగా, వచ్చే ఏడాది రెండో దశలో జనాభా లెక్కల సేకరణ చేపడతారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ స్వీయ నమోదు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన వివరాలు నమోదు చేసి ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# లోకేశ్‌కు పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు

## - పార్టీకి నూతన ఉత్సాహం వస్తుందని ఆశాభావం



**అమరావతి-సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, ఈ కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ఇప్పటికే తనదైన ముద్ర వేస్తున్న లోకేశ్, ఇప్పుడు పార్టీ పరంగా కీలక బాధ్యతలు చేపట్టడం శుభపరిణామమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పరిపాలనలోనూ, పార్టీ వ్యవహారాల్లోనూ సమతౌల్యంగా ముందుకు సాగుతూ సమర్థ నాయకత్వాన్ని చాటుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నారా లోకేశ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ముఖ్యంగా యువతను ఆకర్షించే విధంగా పార్టీ కార్యకలాపాలు ముందుకు సాగాలని పవన్ కళ్యాణ్ అభిలషించారు. యువ నాయకుడిగా లోకేశ్ ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా కృషి చేస్తారని తెలిపారు. ఇప్పటికే తనకు కేటాయించిన శాఖల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి లోకేశ్ కృషి చేస్తున్నారని గుర్తు చేసిన పవన్, అదే ఉత్సాహంతో పార్టీని కూడా ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ తన సమర్థతను మరింతగా చాటుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. లోకేశ్ నియామకం పార్టీ శక్తివంతమైన నిర్మాణానికి దోహదం చేస్తుందని, కూటమి ప్రభుత్వానికి కూడా మరింత బలాన్నిస్తుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మహిళల సాధికారతే వికసిత భారత్ లక్ష్యం: నరేంద్ర మోదీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలకే భవిష్యత్తు ఉంటుందని వ్యాఖ్యానించారు. మహిళల్లో రాజకీయ చైతన్యం గణనీయంగా పెరిగిందని, వారు ఇప్పుడు ఉన్నత స్థాయిలోనూ తమ భాగస్వామ్యాన్ని కోరుతున్నారని తెలిపారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, ఆ తరువాత ఇతర వర్గాల కోటాలపై చర్చించవచ్చని సూచించారు. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమవద్దని, ఇది మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు మాత్రమేనని అన్నారు. మూడు దశాబ్దాలుగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని గుర్తుచేశారు. 'పార్లమెంట్‌పై నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధానమంత్రి పదవి దక్కింది. తప్పకుండా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తాం. ఈ బిల్లుపై ఎలాంటి తప్పుడు ప్రచారం చేయవద్దు' అని ఆయన పేర్కొన్నారు. దేశ సమగ్రతపై కూడా ప్రధానమంత్రి దృష్టి సారించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశం ఒకటేనని, ఉత్తర--దక్షిణ భేదాలు ఉండవని స్పష్టం చేశారు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును త్వరితగతిన ఆమోదించాలని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఈ బిల్లుకు వ్యక్తిగత కీర్తి అవసరం లేదని, అన్ని పార్టీల సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మంత్రాలయం వద్ద విషాద యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

గమ్యానికి చేరుకునేలోపే చిలకలడోన వద్ద వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావం తీవ్రంగా ఉండటంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక బాలిక ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా పోలీసు అధికారి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, వాహన డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి ప్రాథమిక కారణమై ఉండవచ్చని తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలనున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు, క్షతగాత్రులకు యాభై వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనతో మంత్రాలయం ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. యాత్రికుల భద్రతపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కాకినాడ సెజ్‌లో భారీ పెట్టుబడి

(మొదటిపేజీ తరువాయి)

కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఏవీ నగరం సమీపంలో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. పరిశ్రమ స్థాపనతో సుమారు వెయ్యి మందికి ప్రత్యక్షంగా, మరో వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీని ద్వారా కాకినాడ జిల్లా తొండంగి, ఉప్పాడ మండలాల్లో పారిశ్రామిక కార్యకలాపాలు మరింత విస్తరించనున్నాయని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల అనకాపల్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం దీనికి నిదర్శనం. అదే దిశగా కాకినాడలో కూడా వరుసగా పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిలో ఔషధ, పోర్టు రంగాలకు చెందిన పలు పరిశ్రమలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన లైఫియస్ ఫార్మా పరిశ్రమ ప్రారంభమైంది. తాజాగా గ్రీన్ కోక్ ఎనర్జీ సంస్థ రాకతో కాకినాడ ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందనుంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు కల్పిస్తూ మరిన్ని సంస్థలను ఆకర్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మరిన్ని భారీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# నారీ శక్తి వందన్ అధినియం చరిత్రాత్మక ముందడుగు

(మొదటిపేజీ తరువాయి)

మహిళలు సమాజానికి పునాది అని, కుటుంబ నిర్మాణం నుంచి దేశ నిర్మాణం వరకు వారి పాత్ర అమూల్యమని పవన్ కళ్యాణ్ అన్నారు. మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుందని, ఇది కొత్త హక్కులు ఇవ్వడం కాకుండా వారికి న్యాయంగా దక్కాల్సిన వాటిని తిరిగి ఇవ్వడమేనని వ్యాఖ్యానించారు. 'బలమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారు. బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. ఇకపై నారీ శక్తి కేవలం నినాదం కాదు, మన నాగరికతకు బలమైన ఆధారం' అని ఆయన పేర్కొన్నారు. న్యాయమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశ నిర్మాణానికి ఈ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో భారత మహిళలు సాధిస్తున్న విజయాలను ఆయన ప్రశంసించారు. చెస్‌లో ప్రపంచ స్థాయికి చేరిన ఆర్. వైశాలి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతు కరిధాల్, ఒలింపిక్ క్రీడాకారిణులు పీవీ సింధు, మీరాబాయి చాను, బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్ వంటి వారు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి మహనీయుల సేవలను పవన్ కళ్యాణ్ స్మరించారు. ప్రతిభకు అవకాశం కలిస్తే మహిళలు నాయకత్వం వహించి దేశానికి దిశానిర్దేశం చేస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తాం: మంత్రి నారా లోకేష్

(మొదటిపేజీ తరువాయి)

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం '3-స్టార్' స్థాయి మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఉన్న 60 పాఠశాలల్లో '5-స్టార్' సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల పెంపుపై కూడా మంత్రి గట్టిగా దృష్టి సారించారు. ఇందుకోసం 'డోర్ టు డోర్' ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలని సూచించారు. ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో కనీసం 10 శాతం అడ్మిషన్లు పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, డ్రాపవుట్లను పూర్తిగా నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇటీవలి కాలంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మంత్రి ప్రశంసించారు. అలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం ద్వారా సత్కరించాలని, వారి విజయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను పెంపొందించడంలో ఈ నిర్ణయాలు కీలక మైలురాయిగా నిలుస్తాయని భావిస్తున్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం - వీహెచ్‌పీ

(మొదటిపేజీ తరువాయి)

దేవాలయాల నిర్వహణలో సమగ్ర మార్పులు తీసుకురావాలని సూచించిన వీహెచ్‌పీ నేతలు, ఆలయాలను కేవలం పూజా స్థలాలుగా కాకుండా ధార్మిక ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అభిప్రాయపడ్డారు. ఆలయ భూములపై ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. దీర్ఘకాలిక లీజు విధానంలో మార్పులు చేసి, అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని పరిరక్షించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో హిందువులపై నమోదైన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కూడా వీహెచ్‌పీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ధార్మిక సంస్థల ప్రతినిధులు, పీఠాధిపతులు, ఆధ్యాత్మిక ప్రముఖులతో కూడిన ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేయాలని సూచించారు. వీహెచ్‌పీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వ కాలంలో హిందూ భక్తులపై నమోదైన అక్రమ కేసులను పరిశీలించి తొలగిస్తామని హామీ ఇచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. వీహెచ్‌పీ చేపట్టే ధార్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మంత్రి ని కలిసిన వారిలో వీహెచ్‌పీ భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, పారిశ్రామికవేత్త దొరస్వామి, ఏపీ వీహెచ్‌పీ కోశాధ్యక్షుడు వలిపర్తి దుర్గా ప్రసాద్ రాజు, ఏపీ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ రాష్ట్రంలో ధార్మిక అంశాలపై భవిష్యత్తులో తీసుకునే చర్యలకు మార్గదర్శకంగా నిలిచే అవకాశముందని భావిస్తున్నారు.ద

# సింగపూర్ పర్యటనకు ఏపీ మంత్రుల బృందం

## - ఉత్తమ పాలనపై అధ్యయనం

**అమరావతి -సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :** రాష్ట్రంలో పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో అత్యుత్తమ విధానాలను అమలు చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రానికి చెందిన 9 మంది మంత్రుల బృందం ఈ నెల 21 నుంచి 27 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్‌లో అమలవుతున్న ఆధునాతన పాలనా విధానం, శాంతిభద్రతల నిర్వహణ, రోడ్ల నిర్మాణం, పట్టణాభివృద్ధి, పర్యాటక రంగ అభివృద్ధి వంటి అంశాలను



మంత్రులు సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. అక్కడి విజయవంతమైన నమూనాలను పరిశీలించి, వాటిని ఆంధ్రప్రదేశ్‌లో ఎలా అమలు చేయవచ్చో అధ్యయనం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం మంత్రుల బృందంతో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు. పర్యటనను సాధారణ కార్యక్రమంగా కాకుండా, ఫలితాలపై దృష్టి పెట్టిన అధ్యయన యాత్రగా మలచాలని ఆయన సూచించారు. సింగపూర్‌లో అమలవుతున్న విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి, రాష్ట్రానికి అనుకూలమైన అంశాలను గుర్తించాలని మంత్రులకు సూచించారు. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, జనార్దన్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సింగపూర్‌లో నేర్చుకున్న ఉత్తమ విధానాలను రాష్ట్రానికి తిరిగి వచ్చిన అనంతరం సమగ్ర నివేదిక రూపంలో సమర్పించి, వాటి అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. సింగపూర్ తరహాలో మెరుగైన పాలన, నాణ్యమైన మౌలిక వసతులు, ప్రపంచ స్థాయి పర్యాటక అభివృద్ధిని రాష్ట్రంలో తీసుకురావడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# స్వీయ జనగణనకు సీఎం చంద్రబాబు శ్రీకారం

## - ప్రజల భాగస్వామ్యానికి పిలుపు



**అమరావతి -సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :** రాష్ట్రంలో ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీకారం చుట్టారు. హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్ ప్రక్రియలో భాగంగా తొలి వ్యక్తిగా తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమరావతిలోని తన నివాసంలో వెబ్‌సైట్ ద్వారా సీఎం తన వ్యక్తిగత వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏపీ జనగణన డైరెక్టర్ జె. నివాస్ స్వీయ నమోదు ప్రక్రియపై ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ స్వీయ జనగణనలో ప్రజలు ఈ నెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా తమ ఇళ్ల వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం మే 1 నుంచి 30 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమానంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబాన్ని ప్రాథమిక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా జనగణన కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా జనగణన నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుందని సీఎం తెలిపారు. ఇది కేవలం గణాంకాల సేకరణ మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలకు పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని సీఎం వివరించారు. మొదటి దశలో ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతుండగా, వచ్చే ఏడాది రెండో దశలో జనాభా లెక్కల సేకరణ చేపడతారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ స్వీయ నమోదు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన వివరాలు నమోదు చేసి ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# లోకేశ్‌కు పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు

## - పార్టీకి నూతన ఉత్సాహం వస్తుందని ఆశాభావం



**అమరావతి-సూర్యవాస్తవం, ఏప్రిల్ 16 :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, ఈ కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ఇప్పటికే తనదైన ముద్ర వేస్తున్న లోకేశ్, ఇప్పుడు పార్టీ పరంగా కీలక బాధ్యతలు చేపట్టడం శుభపరిణామమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పరిపాలనలోనూ, పార్టీ వ్యవహారాల్లోనూ సమతౌల్యంగా ముందుకు సాగుతూ సమర్థ నాయకత్వాన్ని చాటుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నారా లోకేశ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ముఖ్యంగా యువతను ఆకర్షించే విధంగా పార్టీ కార్యకలాపాలు ముందుకు సాగాలని పవన్ కళ్యాణ్ అభిలషించారు. యువ నాయకుడిగా లోకేశ్ ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా కృషి చేస్తారని తెలిపారు. ఇప్పటికే తనకు కేటాయించిన శాఖల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి లోకేశ్ కృషి చేస్తున్నారని గుర్తు చేసిన పవన్, అదే ఉత్సాహంతో పార్టీని కూడా ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ తన సమర్థతను మరింతగా చాటుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. లోకేశ్ నియామకం పార్టీ శక్తివంతమైన నిర్మాణానికి దోహదం చేస్తుందని, కూటమి ప్రభుత్వానికి కూడా మరింత బలాన్నిస్తుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

సమస్యల పరిష్కారమే లక్ష్యం అధికారులకు

# ఆర్థికమంత్రి కీలక ఆదేశాలు



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నిర్వహించిన ప్రజాదర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులతో మంత్రి నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన అర్జీలను మరియు సమస్యల వినతి పత్రాలను ఆయన శ్రద్ధగా స్వీకరించి, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.? ప్రజల నుండి వచ్చిన వినతులను ఏమాత్రం జాప్యం చేయకుండా త్వరగా పరిశీలించాలని, వీలైనంత త్వరగా వాటికి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పయ్యావుల కేశవ్ ఆర్థికమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ, తన సొంత నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ 'ప్రజా దర్బార్' నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జనగణన ప్రక్రియలో

# ప్రజలు భాగస్వాములు కావాలి

పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్



**పులివెందుల - సూర్య వాస్తవం:** డిజిటల్ మాధ్యమాల ద్వారా డేటా సేకరణ అందించి ప్రజలు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం ద్వారా జన గణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపల్ కమిషనర్ మునికుమార్ పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు జన గణన 2027 ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు మొదటిసారిగా పోర్టల్ ద్వారా స్వీయ గణన చేసుకుని వెసులుబాటును ప్రభుత్వం కల్పించినదని వాటిని సద్వినియోగ పరుస్తూ పురపాలక పరిధిలో శాసనమండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి స్వీయ గణన చేయడం మంచి పరిణామం అని తెలియజేస్తూ ప్రజలు పోర్టల్ లో తమ మొబైల్ తో లాగిన్ అయ్యి ఇంటిని జియో ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. మే ఒకటి నుండి 30వ తేదీ వరకు జరగబోవు జన గణన 2027 మొదటి విడతలో హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ పై ఫీల్డ్ ట్రైనర్లకు యాప్ ఉపయోగించే విధానము మరియు వివిధ పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి ప్రజల సందేహాలకు ఎలా సమాధానం చెప్పాలి ఫీల్డ్ లో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించాలని అంశాలపై ఇప్పటికే శిక్షణ అందించడం జరిగిందన్నారు.

## బసినేపల్లి గ్రామం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు ఎన్రోల్మెంట్ డ్రైవ్







**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి మండలం బసినేపల్లి గ్రామం లో పాఠశాల ఉపాధ్యాయులు మరి యు విద్యార్థులు పాఠశాల విద్యా క మిటీ సభ్యులు గ్రామంలో ఎన్రోల్మెం ట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. గ్రామంలోని వీధుల వెంట తిరుగు తూ మన ఊరు మనబడి.గ్రామం లోని పిల్లలను మన గ్రామంలోని ప్ర భుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చడం జరిగింది.దీనికి సంబంధించిన కరపత్రాలను సైతం గ్రామస్తులకు పంపిణీ చేయడం జరిగింది.తరువా త పాఠశాల ఆవరణంలో ఐదవ తర గతి విద్యార్థులకు వీడ్కోలు చెబు తూ అన్యువాల్ డే నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు ఆటపాటలతో అలరించారు ఉపాధ్యాయులు,విద్యా కమిటీ చైర్మ న్ విద్యార్థులందరికీ శుభాశీస్సులు అందజేశారు

వేంపల్లెలో పడకేసిన పారిశుధ్యం

# మాటల్లో స్వచ్ఛాంధ్ర - ఆచరణలో మురికాంధ్ర



డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** రాష్ట్రంలోనే అతిపెద్ద మేజర్ పంచాయతీ అయిన వేంపల్లెలో కూటమి పాలన లో పారిశుధ్యం పడకేసిందని, స్వచ్ఛాంధ్ర మాటల్లో తప్ప ఆచరణలో కనిపించడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం వేంపల్లి మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ నాయకులు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి గ్రామపంచాయతీ రాష్ట్రంలోనే అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ అని,దాదాపు 50 వేల జనాభా ఉంటుందని అన్నారు. 53 మంది పారిశుధ్య సిబ్బంది,30 మంది గ్రీన్ అంబాసిడర్స్ ఉన్నారన్నారు. గత ఐదు నెలలుగా ప్రభుత్వం వీరికి జీతాలు ఇవ్వడం లేదు. 22 నెలలుగా ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడం లేదు. అందువలన పారిశుధ్య సిబ్బంది తమ విధులు నిర్వహించడం లేదు. మురుగునీటి కాలువలు చెత్తా చెదారంతో, ప్లాస్టిక్ వస్తువులతో పూర్తిగా పూడిపోయాయి. మురికి నీరు రోడ్లమీద ప్రవహిస్తోంది. రోడ్లమీద ముక్కు మూసుకుని నడవాల్సి వస్తోంది. పందులు, కుక్కలు, ఆవులు, దోమలు, ఈగలు మనుషులు సహజీవనం చేయవలసి వస్తోంది . డెంగు, మలేరియా, టైఫాయిడ్ అతిసార తదితర వ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్రతి నెల మూడవ శనివారం మొక్కుబడిగా,తంతుగా సాగుతున్న స్వచ్ఛంద కార్యక్రమం కూడా వేంపల్లి మేజర్ పంచాయతీలో జరగడం లేదు. సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయింది. సమస్య పరిష్కారం కోసం మరొకసారి అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకుపోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టడం జరిగిందని తులసి రెడ్డి అన్నారు. వెంటనే ప్రభుత్వం పారిశుధ్య సిబ్బందికి చెల్లించాల్సిన జీతాలు చెల్లించాలని,ప్రావిడెంట్ ఫండ్ ఖాతా కింద నిధులు జమ చేయాలని, పారిశుధ్య సిబ్బంది చేత, గ్రీన్ అంబాసిడర్ల చేత వాళ్ళ బాధ్యతలు సక్రమంగా నిర్వహించేటట్లు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, బద్రి, రాఘవయ్య,ఐచర్ రమణ, నామా వినయ్,వేమా రాజ, గంగాధర్, బాబావల్లి తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఫైరింగ్ సాధనలో పాల్గొన్న జిల్లా ఎస్పీ







**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గురువారం నాడు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు. ఏ.కె 47, ఇన్సాస్ ఎల్ ఎం జి, గ్లాక్ ఫిస్టల్ , ఎం.పి 5 ల ద్వారా ఫైరింగ్ సాధన చేశారు. అనంతపురం మండలం ఇటుకలపల్లి సమీపంలో ఉన్న మన్నీల ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులు, సిబ్బంది ఈరోజు నిర్వహించిన ఫైరింగ్ సాధనలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. జిల్లా ఎస్పీ గారితో పాటు తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి , ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి శ్రీ అశ్విన్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా ల ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు మరియు సిబ్బంది ఫైరింగ్ సాధన చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని ఎస్పీ సూచించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి దిశా నిర్దేశశీ చేశారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో మెరిసిన

## పులివెందుల ఆణిముత్యం సోముల మన్విత( జీఎస్టీ ఇన్స్పెక్టర్ )



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందులకు చెందిన పేరుసోమల మన్విత స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ 2026 పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలతో జీఎస్టీ ఉద్యోగానికి అర్హత సాధించారు. వివరాల్లోకి వెళితే పులివెందులలోని పెద్ద కొండప్ప 2 కాలనీలో నివాసం ఉంటున్న పేరుసోముల గంగాధర్ రెడ్డి, అనసూయ దంపతులు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు కాగా వీరి కుమార్తె మన్విత ఈ సంవత్సరం నిర్వహించిన ఎస్ ఎస్ సి సిజిఎల్ లో 342 మార్కులు సాధించి జిఎస్టి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగానికి అర్హత సాధించింది. ఈ విషయం తెలిసిన కాలనీవాసులు,బంధుమిత్రులు మన్వితకు అభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలియజేశారు.మన్వితతో పాటు ఆమె సోదరుడు నాదీఆ లో అసిస్టెంట్ మేనేజర్ గా,వదిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తుండగా కుటుంబంలో అందరూ ఉన్నత విద్యావంతులే కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీనివాస్ యాదవ్

# వ్యాఖ్యలపై తీవ్ర ఖండన

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించము

### జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్




**వేంపల్లె - సూర్య వాస్తవం:** మంగళగిరిలో బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ నిర్వహించిన సభలో తెలంగాణకు చెందిన శ్రీనివాస్ యాదవ్ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్థం లేకుండా మాట్లాడటం, కులం పేరును ఉపయోగించడం సమంజసం కాదని ఆయన అన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత శ్రీనివాస్ యాదవ్‌కు లేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర కాలంలో ప్రజారాజ్యం పార్టీ తరఫున బీసీలకు 100కు పైగా స్థానాలు కేటాయించేందుకు ముఖ్య కారణం తమ అధినేత పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. ఎవరైనా పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని శ్రీనివాస్ యాదవ్‌కు దాసరి రవిశంకర్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ రెడ్డి, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ పనులను పరిశీలించిన ఎస్ఈ



**వేముల - సూర్య వాస్తవం:** వేముల మండల పరిధిలోని వేల్పుల,కేకే కొట్టాల గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న రెండు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులను కడప విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమా శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఏడీఈ నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి ప్లాంట్‌ను సందర్శించిన ఎస్ఈ శ్రీనివాసులు నిర్మాణ పనుల పురోగతిని కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ కొరతను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ప్రాజెక్టులు అత్యంత అవసరమని అన్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్లాంట్‌ను త్వరలోనే విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, అసిస్టెంట్ లైన్ మెన్ మజార్ భాష, కంపెనీ ప్రతినిధులు రమణ, కాంట్రాక్టర్లు శ్రీనివాసుల రెడ్డి,శివరామ్ పాల్గొన్నారు.

### పెన్షనర్స్ భవనంలో
## కందు కూరి వీరేశలింగం పంతులు 178వ జయంతి




**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో వైస్ ప్రెసి డెంట్ షైక్షావలి,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వ ర్యంలో కందుకూరి వీరేశలిం గం పంతులు 178 వ జయం తి ఘనంగా నిర్వహించారు. ముందుగా సెక్రెటరీ రామ్ మో హన్,కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు కందుకూరు వీరేశ లింగం పంతులు చిత్ర పటాని కి పూల మాల వేసి నివాళుల ర్పించారు.జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లా డుతూ ఈయన తూర్పుగోదా వరి జిల్లాకు చెందిన ప్రముఖ సంఘసమస్కర్త ,కవి,బహుముఖ ప్రజ్ఞాశాలి,గద్య తిక్కన బిరుదాంకితులు వీరు తొలి తెలుగు నవలా రచయిత. వీరు స్త్రీ విద్య కై ఉద్యమించి బాలికల కోసం పాఠశాలలు స్థాపించి మగ పిల్లలతో ఆడ పిల్లలు కలిసి చదువు కునే సహా విధ్యా విధానాన్ని ప్రవేశ పెట్టారు.వెనుకబడిన విద్యా ర్థులతో పాటు మిగతా పిల్లల తో కూర్చో పెట్టి ఉచితంగా చ దువు చెప్పడం,పుస్తకాలు,బా లపాలుకొనిచ్చేవారు.ఉపాధ్యాయులు గా పిల్లలకు పా ఠాలతో పాటు,సంఘ సంస్కరణ భావాలను బోధించేవారు అని కోశాధి కారి జెన్నే కుల్లా యిబాబు తెలిపారు.ఈ కార్య క్రమంలో వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి,సెక్రెటరీ రామ్ మోహన్, కోశాధికారి జెన్నే కుల్లాయి బా బు,లక్ష్మి నారాయ ణ రెడ్డి,నారాయణశెట్టి,దేవదాస్,వెంకటేష్,చెన్నారెడ్డి,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

### గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ని
## పరామర్శించిన గుత్తి మండల తెదేపా నేతలు



**గుత్తి సూర్య వాస్తవం:** గుత్తి హైదరాబాద్ నగరం ఇటీవల వైద్యుల సూచనల మేరకు మోకాలు శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని తన నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న గుంతకల్లు మాజీ శా సనసభ్యులు,తెదేపా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆర్.జితేంద్ర గౌడ్ ని గుత్తి తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలు గుత్తి మాజీ మా ర్కెట్ చైర్మన్ మోడే శ్రీనివాసులు యాదవ్,తెలుగుదేశం పార్టీ మాజీ క్లస్టర్ ఇంచార్జిలు మహమ్మద్ ఆలీ, నెట్టికంటయ్య యాదవ్,మరియు ఉబిచర్ల మాజీ టిడిపి ఎంపీటీసీ రామకృష్ణ గౌడ్,గొందిపల్లి ఓబిరెడ్డి యాదవ్,లచ్చునపల్లి వాల్మీకి రా మాంజనేయులు,ఉటకల్లు ముని చంద్ర గౌడ్,తదితరులు పరామర్శిం చి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలు సుకున్నారు.త్వరగా కోలుకోని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

గృహ నిర్మాణ పథకాల అమలు
వేగవంతం చేయాలి

## గూగుల్ మీట్ లో హౌసింగ్ పీడీ శైలజ ఆదేశం



**అనంతపురం, సూర్య వాస్తవం :** జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీ.ఎం.ఏ.వై-1.0, పీ.ఎం.ఏ.వై-2.0, పీ.ఎం.ఏ.వై గ్రామీణ్ పథకాల అమలు వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ శైలజ ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలపై జిల్లాలోని డీఈఈలు, ఏఈఈలతో గురువారం సాయంత్రం ఆమె గూగుల్ మీట్ నిర్వహించారు. డివిజన్ల వారీగా సమీక్షించారు. గృహ నిర్మాణాలకు సంబంధించిన అన్నీ అంశాలపై ఆమె చర్చించారు. హౌసింగ్ పురోగతిపై ప్రతి రోజూ సమీక్షించి, పురోగతి సాధించేలా చూడాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారన్నారు. కేటగిరి-1, 2 నుంచి కేటగిరి-3 కి ఆప్షన్ మార్పు అంశాన్ని సీరియస్ గా తీసుకొని లబ్ధిదారులను చైతన్యపరచాలని సూచించారు.

### వేంపల్లెలో గాడి తప్పిన
# పంచాయతీ పాలన
### మాజీ మైనారిటీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్



**వేంపల్లె సూర్య వాస్తవం:** వేంపల్లెలో గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పిందని టిడిపి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నదని చెప్పారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చేసేందుకు చెక్ పవర్ లేక పోవడంతో వేసవిలో తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. జిల్లా అధికారులు స్పెషల్ అధికారులను నియమించిన జాడ లేని స్పెషల్ అధికారులపాలనగా వేంపల్లె పంచాయతీ కొనసాగుతున్నదని చెప్పారు. డబ్బులు డ్రా చేసే అధికారి లేక పోవడంతో ప్రజలకు తాగునీరు, పారిశుధ్య సమస్యలు తలెత్తున్నట్లు చెప్పారు. మంచి అధికారిని నియమించి గాడి తప్పిన పాలనకు స్వప్తి పలికేందుకు జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని షబ్బీర్ కోరారు. రెండు సంవత్సరాల నుండి పంచాయతీకి సరైన అధికారి నియమించిక పోవడం చాలా దారుణం అన్నారు. అధికారికి చెక్ పవర్ ఇవ్వక పోవడం వలన అభివృద్ధికి ఆటకం కలుగుతున్నదని తెలిపారు. అలాగే వేంపల్లె గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు కూడ ఇవ్వలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఒక సారి జిల్లా కలెక్టర్ వేంపల్లె గ్రామ పంచాయతీపై ఆలోచించాలని కోరారు. సరైన అధికారికి చెక్ పవర్ ఇవ్వక పోవడం వలన సమస్యలు తలెత్తుతున్నట్లు చెప్పారు.పారిశుధ్యం సిబ్బందికి గత 6నెలల నుండి జీతాలు ఇవ్వలేని పరిస్థితి వేంపల్లె పంచాయతీ ఉందంటే అది జిల్లా అధికారుల నిర్లక్ష్యమే అన్నారు.ఎక్కడ చూసిన అస్తవ్యస్తంగా పారిశుధ్య ఉందని చెప్పారు. పైపు లైను, మోటర్ లు కాలి పోతే నెలలు తరబడి మరమ్మతులకు నోచుకోక పోవడం చాలా దారుణం అన్నారు. పంచాయతీలో డబ్బులు పుష్పలంగా ఉన్నప్పటికి ఖర్చు చేసుకొనేందుకు వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎడాది పాటు చెక్ పవర్ ఉన్న పులివెందుల డిఎల్ డిఓ గా రమాదేవి ఉన్నప్పుటికి ఒక సారి కూడ పంచాయతీ వైపు కన్నెత్తి చూడకుండా పోవడంతో పాటు అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. అలాగే డిడిఓ విజయలక్ష్మిని కూడ నియమించిన కూడ ఆమె కూడ పట్టించుకోలేదని అన్నారు. తాగునీటి వసతి కోసం బోర్లు అప్పుచేసి వేసిన వాటికి నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. మరమ్మతులు కోసం చిన్న చిన్న పనులు చేసిన కూడ పనులు చేసిన కాంట్రాక్టర్లుకు బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేసేందుకు నిధులు ఖర్చు చేసేందుకు చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, మండల కార్యదర్శి తక్కల షరీఫ్, మహబూబ్ షరీఫ్ పాల్గొన్నారు.

### అక్షర సేద్యంలో గార్లదిన్నె
# కేజీబీవీ ఇంటర్ విద్యార్థినుల ప్రభంజనం




### విద్యార్థినులకు ధన్యవాదాలు తెలిపిన ప్రిన్సిపాల్

**గార్లదిన్నె: సూర్య వాస్తవం:** ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగ సత్య మాట్లాడుతూ మండల కేంద్రమైన గార్లదిన్నె కస్తూర్బా గాంధీ కాలేజీలో చదువుతున్నటువంటి ?నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన బాలికలు పట్టుదల ఉంటే ఎక్కడ చదివిన తమ ప్రతిభను నిరూపించుకో వచ్చని కేజీబీవీ గార్లదిన్నె విద్యార్థులు నిరూపించారు. ఇంటర్ ఫలితాల్లో వారు సాధించిన ఈ విజయం కేవలం వారి కుటుంబాలకే కాక, యావత్ మండల కేంద్రానికి గర్వకా రణం అని అన్నారు. అద్భుతమైన ఉత్తీర్ణత: ప్రథమ సంవత్స రంలో 100%, ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించడం మా పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనం.?మెరిసిన ఆణిముత్యాలు: వి. చంద్రకళ: ప్రథమ సంవత్సరంలో 491/500 మార్కులతో టాపర్‌గా నిలిచింది. వి. స్రవంతి 488/500. ద్వితీయ స్థానం, జె. రమ్యశ్రీ.485/500 తృతీయ స్థానం లో నిలిచారు?జి. శిల్ప: ద్వితీయ సంవత్సరంలో 960/1000 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది.?ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కావని, కఠోర శ్రమ ఉంటే విజయం వరిస్తుందని ఈ విద్యార్థినులు మరోసారి నిరూపించారు.వారి గెలుపు వెనుక ఉన్న ఉపాధ్యాయ బృందం ఎంతో పట్టుదలతో వారిని చదివించారు మా ఉపాధ్యాయ బృందానికి మరి యు తల్లిదండ్రులు అందరికీ అభినందనలు తెలియజేస్తు న్నాను విద్యార్థినులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని ప్రిన్సిపాల్ నాగ సత్య తెలియజేశారు.అలాగే ఉపాధ్యాయ లు కూడా విద్యార్థినులకు వారు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు

# కరువును జయించేందుకు ప్రకృతి సైన్యం సిద్ధం
### జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్



**పులివెందుల - సూర్య వాస్తవం:** ఈ ఏడాది రానున్న కరువు వల్ల రైతులు పంటలను నష్ట పోకుండా వారికీ ఏ పి సి ఎన్ ఎఫ్ ప్రకృతి సిబ్బంది అండగా నిలిచేందుకు అవసరమైన కార్యక్రమం చేపట్టామని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పులివెందుల ఏ పి కార్ల్ నందు 3 రోజులు శిక్షణలో భాగంగా డి పి ఎమ్ పాల్గొని మాట్లాడుతూ ఇందుకోసం ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐ సి ఆర్ పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎలీనినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణంగా రైతులతో పంటలు సాగుచేయించి వారికీ సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువు ను ఎదుర్కొందుకు ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ఫ్రూఫ్ మోడల్, పీఎండ్స్, మోడల్ వేయించాలన్నారు అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.వ్యవసాయ విభాగం లో ఐసీఆర్పీ లకు పులివెందుల పట్టణంలోని వ్యవసాయ కళాశాల నందు పులివెందుల లోనిఏ పి కార్ల్ లో 3 రోజుల శిక్షణ తరగతులు జరుగుతుంది. ఈ శిక్షణ లో అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం లో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిపిఎం వసంతకుమారి, ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, మేరీ, చంద్రమౌలేశ్వర్ రెడ్డి ట్రైనర్స్ , భాస్కర్ రెడ్డి, ప్రతాప్,సునీల్, వీరనారాయణ, గంగిరెడ్డి,చంద్రమ్మ, నూర్జహాత్ , మాధవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు



## పులివెందుల మున్సిపల్ రెగ్యులర్ కమిషనర్‌గా ముని కుమార్ నియామకం

**?పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీకి ఇంచార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సి.ముని కుమార్ ను అదే స్థానంలో రెగ్యులర్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ఈ మేరకు అధికారిక జీవోను విడుదల చేసింది.ఇంచార్జి హోదాలో సమర్థవంతంగా పనిచేస్తున్న ముని కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఆయనను పూర్తిస్థాయి కమిషనర్‌గా కొనసాగించాలని నిర్ణయించింది.ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం పేర్కొంది.?గత కొంతకాలంగా పులివెందుల మున్సిపల్ వ్యవహారాలను ఇంచార్జ్ ముని కుమార్ పర్యవేక్షిస్తున్నారు. పట్టణ అభివృద్ధి పనులు, పాలనాపరమైన నిర్ణయాల్లో ఆయన చూపిన చొరవను దృష్టిలో ఉంచుకుని ఈ నియామకం జరిగినట్లు తెలుస్తోంది.రెగ్యులర్ కమిషనర్ నియామకంతో పులివెందుల మున్సిపాలిటీలో పాలన మరింత వేగవంతం కానుంది.స్థానిక మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది ముని కుమార్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### మక్కా మసీదు ఆదాయంలో

# అవకతవకలు లేవు

## ముస్లిం మైనార్టీల అమోదంతోనే ఉర్దూ కళాశాలకు స్థలం కేటాయింపు నిజాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలి

**వేంపల్లె సూర్య వాస్తవం:** వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మక్కా మర్కస్ మసీదుకు చెందిన ఆదాయంలో మసీదు కమిటీ సభ్యులు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని మక్కా మసీదు కమిటి ప్రెసిడెంట్ ఆసీఫ్, సెక్రటరి మహమ్మద్ గౌస్, జాయింట్ సెక్రటరీ రఫీలు పేర్కొన్నారు. గురువారం తహశీల్దారు మోహన్ కృష్ణను మసీదుకు చెందిన కమీటి సభ్యులు కలిసి మసీదుకు చెందిన స్థలం తాత్కాలిక మేనేజర్ పేరు మీద ఉందని కాబట్టి మసీదు పేరు మీదనే ఉండే విధంగా అడగల్ లో పెట్టాలని తహశీల్దారును కోరారు. మసీదు స్థలం కాని, భూములు గాని తాత్కాలిక మేనేజర్ పేరు



మీదనే ఉంటుందని తహశీల్దారు కమిటీ సభ్యులకు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి మసీదు పేరు పైనే ఉండే విధంగా చూస్తామని హమీ ఇచ్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మసీదు రూంలకు చెందిన బాడుగల డబ్బులతో కొత్త మసీదు నిర్మాణానికి గత కమిటి ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అయితే కొత్త మసీదు నిర్మాణం పనులు మధ్యలో నిలిచి పోయాయని తెలిపారు . దీంతో 2017 ఎడాదిలో గ్రామ పెద్దలు కొత్త కమీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త కమిటి ఏర్పాటు చేసిన తర్వాత మధ్యలో ఆగి పోయిన మసిదు నిర్మాణ పనులను కొత్త కమీటి ప్రారంభించడం జరిగిందని చెప్పారు. రేకుల షేడ్ లో ప్రార్థనలు చేసుకొనేందుకు ఇబ్బందికరంగా ఉండడంతో మసీదు పని వేగవంతంగా పూర్తి చేసేందుకు కమీటి సభ్యులు అందరూ కలిసి చేతి బదులు తీసుకొని 2018లో పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. 6 నెలల తర్వాత రూం లను నుండి వస్తున్న బాడుగలకు చెందిన డబ్బులను చేతి బదులు తీసుకున్న వారికి చెల్లించడం జరిగిందని చెప్పారు. మళ్లీ డబ్బులు జమ అయిన తర్వాత ఇమామ్ కోసం 2020 లో ఇంటిని రూ 26 లక్షలతో కొనుగొలు చేయడం జరిగిందని చెప్పారు. రోడ్డు వెడల్పులో భాగంగా 2023 మార్చి నెలలో మసీదుకు చెందిన రూంలు నెల మట్టం జరిగిందని చెప్పారు. నెల మట్టంకు ముందు రూం ల నుండి వచ్చిన బాడుగలు, ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులతో మసీదుకు చెందిన కొత్త రూంలు నిర్మాణం ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు బాడుగలు లేక పోవడంతో ఆదాయం లేవన్నారు.


మసిదుకు ఖర్చు తప్పా ఆదాయం లేదన్నారు. ఉన్న డబ్బులతోనే మసీదులకు డబ్బులు, మదరాసా ఖర్చు, మసీదు ఖర్చు, ఉద్యోగుల జీతా బత్యాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కొత్త గా రూంలు నిర్మాణం చేపట్టేందుకు యూనిట్ కు రూ 1లక్ష 5 వేలతో పెద్ద మనుషుల సమక్షంలో కాంట్రాక్టర్ తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని చెప్పారు. పనులు పూర్తి అయిన తర్వాత రూం లు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కు దాదాపు రూ 5 కోట్లు 50 లక్షలు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నుండి, మసీదు రూం లకు వచ్చిన బాడుగ డబ్బులు పోను దాదాపు రూ 1 కోటి 20 లక్షలు కాంట్రాక్టర్ కు బాకీ పడినట్లు చెప్పారు. కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించేందుకు కోసం పై రూంలకు వచ్చిన అడ్మిషన్లు, చేతి బదులు నుండి తీసుకున్న రూ 70 లక్షలు డబ్బులను కాంట్రాక్టర్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. కొత్త రూంలు ప్రారభం అయినప్పటికీ నుంచి వస్తున్న బాడుగలను చేతి బదులు తీసుకున్న వారికి చెల్లించడంతో పాటు కాంట్రాక్టర్ కు కొద్ది మేరకు చెల్లించడం జరిగిందని చెప్పారు. రెండు సంవత్సరాలకు గాను వేంపల్లి గ్రామ పంచాయతీకి కూడ పన్నుల కోసం దాదాపు రూ 24 లక్షలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అయితే కొత్త రూంలు ప్రారభింభం అయ్యినప్పుడు నుంచి కొందరు మసీదు కమీటి పై ఆరోపణలు చేయడం ద్వారా బాడుగలు దాదాపు రూ 60 లక్షలు నిలబడి పోయాయని చెప్పారు. అరోపణలు వలన బాడుగలు నిలపడి పోయాయని చెప్పారు. కాబట్టి బాడుగలు వసూలు చేసేందుకు అందరూ సహకరించా లని కోరారు. వారి మెప్పు కోసం కొందరు చేస్తున్న అరోపణలతో మసీదు వ్యవస్థకే చెడ్డ పేరు తీసుకొని రావడం సబబు కాదన్నారు. ఒక ఎకరా స్థలం ఉర్దూ కళాశాలకు పోగా మిగిలిన 1.82 సెంట్లు తాత్కాలిక కమిటీ చైర్మన్ పేరు మీద అప్పటి తహసిల్దార్ రిజిస్టర్ చేపించారని చెప్పారు. తన స్థానంలో ఎవరున్నా వారి పేరు మీదికే అది వెళుతుందన్న చెప్పారు.

తన పేరు మీద ఉన్న మసీదు భూమిని మక్కా మసీదు పేరు మీద ఉండటానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దారును కోరమని చెప్పారు .ఇప్పటి కమిటీ లో ఉన్న ఏ ఒక్కరికి దేవుడు సొమ్ము తినే దీన స్థితిలో లేరన్న కమిటీ పెద్దలు అన్నారు. దురుద్దేశంతో కొంతమంది కావాలని అవాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారని చెప్పారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే మసీదు కమిటీ వద్దకు వచ్చి అడిగితే అన్ని రికార్డులను, ఖర్చులను చూపించడం జరుగుతుందని చెప్పారు. తాహసిల్దారును కలిసిన వారిలో ఎంహెచ్ పిఎస్ పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా, హుసేన్, బిఎస్ షేక్షావల్లి, ఖాదర్ భాష, అబుబకర్ తో పాటు పలువురు ఉన్నారు.

# పామిడిలో కళాకారుల తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలు

### స్వరరాగ నాటక కళాసమితి ఆధ్వర్యంలో రంగస్థల వేడుకలు

**పామిడి- సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో గల స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయంలో బుధవారం ఔత్సాహిక కళాకారులు తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ పశు వైద్యాధికారి ఎం. దేవరాజు, ఆ సమితి గౌరవ అధ్యక్షులు పుంజా. కృష్ణారావుయాదవ్ లు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో జన్మించాడు. తెలుగు నేలపై నవయుగ వైతాళికుడు, సంఘసంస్కర్త, ఆధునిక గద్య రచయిత తెలుగు సాహిత్యంలో నూతన వరవడిని సృష్టించిన మహనీయుడు వీరేశలింగం పంతులు అని పేర్కొన్నారు. ఈయన వితంతు పునర్వివాహాలు, స్త్రీ విద్య, బాల్యవివాహాల నిర్మూలన తదితర సమాజ సేవ లపై పోరాటాలు చేసిన మహనీయుడని, 'రాజశేఖరచరిత్ర' వంటి రచనలతో తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడిని చేకూర్చిన గొప్ప రచయితుడు, వివేకవర్ధిని అను పత్రికను స్థాపించి దాని ద్వారా సమాజంలో చైతన్యం తెచ్చాడు. కావున ఆయన జ్ఞాపకార్థం ఆనాటి ప్రభుత్వం ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా ఏప్రిల్ 16 తెలుగు నాటక రంగ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతికళాకారులు,రచయితలు ఈ దినంను తెలుగు నాటక రంగ దినోత్సవం వేడుకలు జరుపుకోవాలని కోరుతున్నాము. ఈ సందర్భంగా స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయంలో ఔత్సాహిక తెలుగు పౌరాణిక రంగస్థలం నాటక కళాకారులు ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆ సమితి గౌరవాధ్యక్షులు, ఎన్ని 1045 నాటకాలను ప్రదర్శించిన సీనియర్ కళాకారుడు, సీనియర్ జర్నలిస్ట్ పుంజా.కృష్ణారావుకు శాలవాగప్పి పుష్పాభిషేకం చేశారు. అలాగే ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మృతి చెందిన గొప్ప కళాకారుడు ఆంథోనీరావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఎం దేవరాజు,పూంజా.




కృష్ణారావు యాదవ్, బెస్త.సుబ్రహ్మణ్యం, బెస్త ఓబులేష్, కదిరిపల్లి.గిలకనాగార్జున, హనుమంతరెడ్డి,చిన్న ఆంజనేయులు,పెద్దతిరుపాలు, దేవరపల్లిఓబులేష్, మహబూబ్ పీరా,తదితరులు పాల్గొన్నారు.

## యు టి ఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి లిఖిత పూర్వక వినతి





**గాండ్లపెంట -సూర్య వాస్తవం న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఖుఖీ) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలో మహిళ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారికి మరియు శ్రీయుత కమిషనర్ మరియు డైరెక్టర్ పాఠశాల విద్య గారికి దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో నేడు గాండ్లపెంట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాండ్లపెంట మరియు మోడల్ ప్రైమరీ పాఠశాల గాండ్లపెంట యందు యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి మహిళ ఉపాధ్యాయులతో చర్చించి వారి సమస్యలను లిఖితపూర్వకంగా తీసుకోవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మహిళ ఉపాధ్యాయులు పాఠశాలల్లో పనిచేస్తున్నారు. చాలా చోట్ల స్టాఫ్ రూమ్, టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలు లేవు. భద్రత సమస్యలు నిత్యం ఎదుర్కోవలసి వస్తున్నది. చివరికి అర్హత కలిగిన సెలవులు వినియోగించుకోవడంలో కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది కుటుంబ బాధ్యతలు, విధి నిర్వహణ రెండింటిని సమన్వయం చేసుకుంటూ శ్రమించి పనిచేస్తున్న మా మహిళా ఉపాధ్యాయుల సంక్షేమానికి రక్షణకు ప్రభుత్వం ఈ క్రింది చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. 1) మహిళా ఉపాధ్యాయుల భద్రత నిమిత్తం ఒక ప్రొటెక్షన్ సెల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలి. లి2) జిల్లాస్థాయిలో ఉచిత న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు.

### పూడి శ్రీహరి అరెస్ట్‌పై

# మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం

### రాష్ట్రంలో నడుస్తోంది రెడ్ బుక్ రాజ్యాంగం"



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి అరెస్ట్‌ను ఉరవకొండ నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి స్థానిక వైస్సార్సీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి కూటమి ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.? రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, కూటమి ప్రభుత్వం కేవలం "రెడ్ బుక్ రాజ్యాంగం" అమలు చేస్తోందని విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు.? ప్రతిపక్ష నేతలను అక్రమంగా అరెస్టులు చేస్తూ, భయాందోళనలకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి మెట్టు అని ఆయన మండిపడ్డారు.? ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని, పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని ఆయన హెచ్చరించారు.?రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అరాచక పాలనకు అద్దం పడుతున్నాయని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని వైస్సార్సీపీ నాయకులపై జరుగుతున్న దాడులను, అక్రమ అరెస్టులను క్షేత్రస్థాయిలో ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి సీ పి వీరన్న ఇతర నాయుకులు పాల్గొన్నారు.

### బొల్లు రామ్మోహన్ కు కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ పురస్కారం



**బ్రహ్మంగారిమఠం సూర్య వాస్తవం:** ప్రముఖ రచయిత ఉపాధ్యాయులు పోరుమామిళ్ల వాసి బొల్లు రామ్మోహన్ కు కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం ను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తెలుగు భాష చైతన్య సమితి సర్వేజనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సంఘసంస్కర్త శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆచార్య పద్మశ్రీ కొలకనూరి ఇనాక్ వెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ జాతీయ తెలుగు పరిషత్ అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ బి జనార్దన్ రెడ్డి మాజీ ఐఏఎస్ పురాణం విజయదుర్గ ప్రముఖ దూరదర్శన్ యాంకర్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ప్రముఖ సినీ దర్శకులు చేతుల మీదుగా కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారమును అందజేశారు పురస్కారం లభించడంతో బొల్లు రామ్మోహన్ బ్రహ్మంగారిమఠం మండల బలిజ సంగంవారు అభినందించారు .

### మంత్రి లోకేష్ బాబు కి తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లభించడంచాలా సంతోషం

### ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వెంటే ఉంటాం

#### అన్నమయ్య జిల్లా రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్

## అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం:** భవిష్యత్తులో నారా లోకేష్ బాబు ముఖ్యమంత్రి అవుతారని. వచ్చే 20 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలోనేఉంటుందని రాయచోటి అభివృద్ధి కోసం మా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ఎంతో కృషి చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు ప్రజలు నమ్మే ప్రసక్తిలో లేరు. రాష్ట్రంలో నారా లోకేష్ బాబు మార్కు చూపిస్తున్నారు. చరిత్రలో ఏ నాయకుడుచేయనటువంటి. అభివృద్ధి. ఆంధ్రప్రదేశ్. రాష్ట్రముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు చేసి చూపిస్తున్నారని. అన్నారు.

### రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి కోసమా?

# లేక చెన్నైకి తరలించడానికా?

### జగన్ మోహన్ రెడ్డి పై మండిపడ్డ ఎమ్మెల్సీ భూమిరెడ్డి

**పులివెందుల సూర్య వాస్తవం:** రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు రాయలసీమ రైతుల సాగునీటి అవసరాల కోసం కాదని, చెన్నైకి తాగునీటిని తరలించేందుకేనని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2023,ఆగస్టు 11న ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అనేది చెన్నై నీటి సరఫరా (చెన్నై వాటర్ సప్లై ) మరియు రాయలసీమ తాగునీటి అవసరాల కోసం అని స్పష్టంగా ఉందని భూమిరెడ్డి వెల్లడించారు.? వైయస్సార్సీపి బయట మాత్రం ఇది రాయలసీమ రైతుల సాగునీటి ప్రాజెక్టు అని, ఇది లేకపోతే సీమ అడవి అవుతుందని డబ్బాలు కొట్టుకుంటున్నారని విమర్శించారు.?శ్రీశైలం డ్యామ్‌లో నీటి మట్టం 884 అడుగుల కంటే తక్కువగా ఉన్నప్పుడు (ముఖ్యంగా ఏప్రిల్,మే నెలల్లో) నీటిని తోడటం అసాధ్యమని, ఇలాంటి సమయంలో చెన్నైకి నీరు ఇస్తామనడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.రాయలసీమ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైయస్సార్సీపి అబద్ధాలతో పబ్బం గడుపుతోందని,ఇప్పటికైనా వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.?గత కొన్ని దశాబ్దాలుగా తెలుగుగంగ ద్వారా చెన్నైకి 15 టీఎంసీల నీటిని ఇస్తున్నామని, ఇప్పుడు కొత్తగా ఈ లిఫ్ట్ స్కీమ్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దని ఆయన హితవు పలికారు.

శిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు
ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు

## ఆలయ అభివృద్ధికి సహకరించండి




**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి**

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పులివెందుల గ్రంథాలయానికి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పుస్తకాల వితరణ





**పులివెందుల సూర్య వాస్తవం ఏప్రిల్ 16:** నిరుద్యోగ యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వినూత్న నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను దృష్టిలో పెట్టుకుని,అభ్యర్థులకు అవసరమైన విలువైన పుస్తకాలను తన సొంత నిధులతో పులివెందుల గ్రంథాలయానికి బహుకరించారు.గురువారం పులివెందుల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొని ఈ పుస్తకాలను కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ కి అందజేశారు.విద్యార్థుల అభ్యర్థన మేరకు మరియు రాబోయే పోటీ పరీక్షల అవసరార్థం కింది విభాగాలకు చెందిన పుస్తకాలను వితరణ చేశారు.గ్రూప్స్ పుస్తకాలు ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల మెటీరియల్,లాపుస్తకాలు,న్యాయశాస్త్ర విద్యార్థులకు మరియు పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రంథాలు,సమకాలీన అంశాలు మరియు ప్రాథమిక విజ్ఞాన పుస్తకాలు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందుల వల్ల ఖరీదైన పుస్తకాలు కొనుగోలు చేయలేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత ఉద్యోగాలు సాధించి పులివెందుల పేరు నిలబెట్టాలని ఆమె కోరారు.కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఎమ్మెల్సీ అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,పలువురు నాయకులు మరియు పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

### బీజేపీ ప్రశిక్షణ అభియాన్ "పార్టీ బలోపేతానికి పునాది అన్న" కొనకొండ్ల రాజేష్



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రతి సామాన్యుడికి చేరవేసే బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని రాజేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.? పార్టీ సిద్ధాంతాలు, పనితీరుపై నాయకులకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు.

మట్కా, గ్యాంబ్లింగ్ , క్రికెట్ బెట్టింగ్ అనధికారికంగా

## జూదాలు నిర్వహించే క్లబ్ లపై గట్టి చర్యలు తీసుకోండి

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్







**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు జిల్లా ఎస్పీ పి. జగదీష్. జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ రికవరీలు, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 Cr.P.C కేసులు, ఎన్ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్, ఎన్ డి పి ఎస్ కేసులలో దర్యాప్తు, సోషల్ మీడియా కేసులు గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ.కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ. మహిళలు, చిన్నారుల భద్రతను ప్రాధాన్యతగా తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను మొగ్గ దశలోనే తుంచేయడం వల్ల నేరాలు జరుగకుండా వీలుంటుందని చెప్పారు. మహిళలు, చిన్నారులపై నేరాలు తగ్గించడంపై దృష్టిపెట్టాలని... మహిళల భద్రత బలోపేతం కోసం నూతనంగా అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ మరియు శక్తి యాప్ లపై అవగాహన చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు జారీ చేశారు.ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందని రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఎన్ఫోర్స్మెంట్ పెంచాలి. మైనర్ డ్రైవింగ్ , డ్రంకన్ డ్రైవింగ్ , త్రిబుల్ రైడింగ్ , హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించని వాహన చోదకులకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచనలు చేశారు.మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని... ఫ్యాక్షన్ ప్రభావిత/సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేసిన ఎస్పీ.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు.ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచనలు చేశారు నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు జిల్లా ఎస్పీ.లిఈ సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విన్ గారు, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, మహబూబ్ బాషా, జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఏఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 26న వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి

## ఆర్యవైశ్య కుటుంబాలకు ఆహ్వానం



**పామిడి- సూర్య వాస్తవం** పామిడి పట్టణంలో ఆర్యవైశ్య సమాజానికి ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవాలు ఈ నెల 26వ తేదీ (ఆదివారం) ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని యువజన ఆర్యవైశ్య కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 6 గంటలకు 108 కలశాలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడుతుంది. భక్తులు సమర్పించిన పూజా ద్రవ్యాలతో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరగనుంది. తదుపరి ఉదయం 10.30 గంటలకు మహిళల ఆధ్వర్యంలో 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు.మధ్యాహ్నం 11.30 గంటలకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయనున్నారు.అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు కొనసాగుతాయని, సాయంత్రం సమయంలో అమ్మవారి తెప్పోత్సవం భక్తి కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని తెలిపారు.ఈ మహోత్సవాలను ఆధ్యాత్మిక యాజమాన్యం పర్యవేక్షణలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి దాతలు, యువత, మహిళలు అందరూ సహకరించాలని యువజన ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## దొరికిన సొమ్ము సిఐ కు అప్పగింత

**మైదుకూరు ఏప్రిల్ 16 సూర్య వాస్తవం:** పోగొట్టుకున్న నగదును సీసీ కెమెరాల సాయంతో గుర్తించి బాధితుడికి అందజేసి, సొమ్ము దొరికిన వ్యక్తి నిజాయితీగా పోలీసు స్టేషన్ లో అప్పగించిన వ్యక్తి ని సిఐ కే. రమణ రెడ్డి అభినందించారు. మైదుకూరు పట్టణంలో మానవత్వం మరియు నిజాయితీ వెల్లివిరిసిన ఘటన చోటుచేసుకుంది. బద్వేల్ రోడ్డులో పొరపాటున 20 వేల రూపాయల నగదును పోగొట్టుకున్న వ్యక్తికి, పోలీసులు మరియు ఒక సామాన్య పౌరుడి చొరవతో ఆ సొమ్ము తిరిగి చేరింది.

**ఘటన వివరాలు:**

పట్టణంలోని మదీనా మసీదు వీధి 4వ లైనుకు చెందిన అమీర్ (టామీ) అనే వ్యక్తికి బద్వేల్ రోడ్డులో 20 వేల రూపాయల నగదు లభించింది. ఆ నగదును తన వద్దే ఉంచుకోకుండా, వెంటనే మైదుకూరు పోలీసు స్టేషన్‌కు చేరుకుని ఇన్స్పెక్టర్ కే. రమణ రెడ్డి కి అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు.

**సీసీ కెమెరాల కీలక పాత్ర:**

డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి ఎవరో గుర్తించే క్రమంలో పట్టణంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. కెమెరాల ద్వారా సదరు వ్యక్తిని గుర్తించి, పోలీసు స్టేషన్‌కు పిలిపించి అమీర్ చేతుల మీదుగా ఇన్స్పెక్టర్ ఆ నగదును బాధితుడికి అందజేశారు.

**ఇన్స్పెక్టర్ సందేశం :**

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కే. రమణ రెడ్డి మాట్లాడుతూడబ్బులు దొరికిన వెంటనే పోలీసులకు అప్పగించిన అమీర్ యొక్క ఉదార స్వభావాన్ని, నిజాయితీని ప్రత్యేకంగా అభినందించారు. నేరాల నియంత్రణలో మరియు ఇలాంటి సంఘటనల్లో బాధితులకు న్యాయం చేయడంలో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ తమ పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. తమ నగదు తిరిగి దక్కడంతో బాధితుడు అమీర్ కు మరియు పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



సత్యం, దయ, క్షమ జీవన మార్గదర్శకాలు

# నిత్య జీవితంలో ధర్మాచరణం ప్రతి ఒక్కరి కర్తవ్యం

84 లక్షల జీవరాశులలో గోవు పవిత్రమైనది

ప్రతి బిడ్డ పుట్టిన రోజును తల్లి పుట్టినరోజుగా భావించాలి

తల్లిని గౌరవించడం నేర్చుకోవాలి - అదే నిజమైన సంస్కారం

ధర్మాన్ని కాపాడితే దేవుడు మన వెంట ఉంటాడు

శ్రీవేంకటేశ్వరుడు కరుణామయుడు

- బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు







**తిరుపతి - సూర్య వాస్తవం :** నిత్య జీవితంలో సత్యం, దయ, క్షమ వంటి సద్గుణాలను ఆచరించడం ద్వారా మనిషి జీవితం సార్థకమవుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ధార్మికోపన్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా "నిత్య జీవితంలో ధర్మాచరణం" అనే అంశంపై ఉపన్యసించిన ఆయన, కాలానుగుణంగా ధర్మంలో మార్పులు వచ్చినా సత్యం ఎప్పటికీ నిలకడగా ఉంటుందని తెలిపారు. సత్యం, అహింస, దయ, క్షమ, సహనం వంటి గుణాలు ధర్మానికి మూలాధారాలని, ఇవే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని చెప్పారు. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ భగవంతుని సాన్నిధ్యం తప్పక ఉంటుందని, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ధర్మాచరణకు పెద్దపీట వేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను స్మరించడం, పెద్దలను ఆదరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మన బాధ్యత అని చెప్పారు. సనాతన ధర్మంలో తల్లికి అత్యున్నత స్థానం ఉందని, తల్లిని ప్రేమగా చూసుకోవడం, సేవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని

**ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ధర్మాచరణకు పెద్దపీట వేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను స్మరించడం, పెద్దలను ఆదరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మన బాధ్యత అని చెప్పారు. సనాతన ధర్మంలో తల్లికి అత్యున్నత స్థానం ఉందని, తల్లిని ప్రేమగా చూసుకోవడం, సేవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని వివరించారు.**

వివరించారు. అలాగే గోసేవ సనాతన ధర్మానికి ప్రాణస్వరూపం అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గోవులను సంరక్షించి సేవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ధర్మాచరణలో ఓర్పు ముఖ్యమైన గుణమని, ఓర్పును మించిన ధర్మం లేదని చెప్పారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారు క్షమాగుణంతో భక్తులపై అపార కరుణ చూపుతున్నారని పేర్కొన్నారు. ధర్మబద్ధమైన జీవన విధానం ద్వారా వ్యక్తిగత శాంతి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, దయ, క్షమ వంటి విలువలను ఆచరిస్తూ జీవించడమే నిజమైన భగవద్భక్తి అని పిలుపునిచ్చారు. చాగంటి వారి ఉపన్యాసాన్ని వినేందుకు విచ్చేసిన భక్తులతో మహతి కళాక్షేత్రం కిక్కిరిసిపోయింది. ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశాలు శ్రోతలను ఆలోచనలో ముంచెత్తి, భక్తి భావాన్ని పెంపొందించాయి. సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వేదాలు, ఉపనిషత్తులు, వేదాంగాల సారాంశాన్ని ప్రజలకు సులభంగా అందిస్తూ విలువలను పెంపొందించాలని చెప్పారు. టీటీడీ భక్తులకు నిరంతర సేవలు అందిస్తూ, ప్రతి రోజూ ఎందరో భక్తులకు అన్నప్రదాలు న్నట్లు తెలిపారు. "భక్తుల సేవే - భగవంతుడి సేవ" అనే భావంతో పనిచేస్తున్న టీటీడీ ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో ( వైద్యం, విద్య) డా.ఎ.శరత్, సివిఎస్వో శ్రీ కేవీ మురళీకృష్ణ ఘనంగా సత్కరించింది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో (విద్య, ఆరోగ్యం) డా. ఎ. శరత్, సీవీఎస్వో శ్రీ కే.వి. మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ టి. రవి, డిపిపి అదనపు కార్యదర్శి కళ్యాణి, డిప్యూటీ ఈవోలు గోవింద రాజన్, ఆనందరాజు, పలువురు అధికారులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల కోసం అప్పులపాలైన

# టిటిడి ఉద్యోగులను ఆదుకోవాలి

చీర్ల కిరణ్ డిమాండ్



**తిరుపతి, సూర్య వాస్తవం :** టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ పై టిటిడి పరిపాలన భవనంలోని మీటింగ్ హాల్ నందు కార్యనిర్వాహణాధికారి, టిటిడి గారి ఆదేశాల మేరకు ఈహెచ్ స్ కమిటీ మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తో జరిగిన సమావేశంలో చర్చించారు. టీటీడీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు చేర్ల కిరణ్ మాట్లాడుతూ...,2022 లో మొదలు పెట్టిన టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ కు మొదటగా టిటిడి మేనేజ్మెంట్ వారు 25 కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ గా ఇచ్చారు, తరువాత కాలములో అనగా 2022 నుండి నేటి వరకు దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఎటువంటి కార్పస్ ఫండ్ ను ఇవ్వలేదు. సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు చొప్పున గడిచిన నాలుగు సంవత్సరాలకు గాను 40 కోట్లు మరియు రాబోయే రోజులలో కూడా సంవత్సరానికి 10 కోట్ల రూపాయలను కార్పస్ ఫండ్ లో జమ చేయాలని కోరడం జరిగింది. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ లో 3 లక్షలు సీలింగ్ లిమిట్ దాటి పెండింగ్ లో ఉన్న 504 టిటిడి ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్ లు మొత్తం 13 కోట్ల రూపాయలను ఒన్ టైమ్ సెటిల్మెంట్ కింద తక్షణమే చెల్లించి, వైద్య సేవలు కోసం అప్పులపాలైన టిటిడి ఉద్యోగులను, పెన్షనర్లను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ లో 3 లక్షలు సీలింగ్ లిమిట్ దాటిన తర్వాత ఖర్చు అయ్యే వైద్యం బిల్ లో 70% యాజమాన్యం మరియు 30 శాతం ఉద్యోగుల నుండి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని చర్చించడం జరిగింది. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ నుండి టిటిడి చేత నడుస్తున్న స్పోన్సెరింగ్ ఇన్స్టిట్యూషన్ అయినటువంటి స్విమ్స్ హాస్పిటల్ ను, టిటిడి వైద్యశాలలు అయినటువంటి బర్డ్ హాస్పిటల్, ఆయుర్వేదిక్ హాస్పిటల్ మొదలైన వాటిని తొలగించి, అందులో ఇన్ పేషెంట్ మరియు ఔట్ పేషెంట్ సదుపాయాలను పూర్తిగా ఉచితం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ నందు ఈ మధ్య కాలంలో వచ్చిన తిరుపతి లోకల్ హాస్పిటల్ అయిన అమర, నారాయణ, సంకల్ప మొదలైన వాటిలో ఔట్ పేషెంట్ సేవలను ఉచితంగా అందించాలని కోరడం జరిగింది. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ నందు మహిళా ఉద్యోగినులకు ప్రత్యేకమైనటువంటి వైద్య సదుపాయం కల్పించాలని కోరడమైనది. టిటిడి ఉద్యోగుల హెల్త్ స్కీమ్ కోసం ఇప్పటికే టిటిడి ఉద్యోగులు =o.400/- నుండి =o.600/- రూపాయలు మరియు పెన్షనర్లు =o.800/- రూపాయలు చెల్లిస్తున్నారు. ఈ చెల్లింపులను డబుల్ చేయమనడం సమంజసం కాదని, ఎటి పరిస్థితులలో టిటిడి ఉద్యోగులు కాని పెన్షనర్లు కాని ఈ నిర్ణయాని అంగీకరించమని తెలియజేసారు.

## దొరికిన సొమ్ము సిఐ కు అప్పగింత



**మైదుకూరు ఏప్రిల్ 16 సూర్య వాస్తవం:** పోగొట్టుకున్న నగదును సీసీ కెమెరాల సాయంతో గుర్తించి బాధితుడికి అందజేసి, సొమ్ము దొరికిన వ్యక్తి నిజాయితీగా పోలీసు స్టేషన్ లో అప్పగించిన వ్యక్తి ని సిఐ కే. రమణ రెడ్డి అభినందించారు. మైదుకూరు పట్టణంలో మానవత్వం మరియు నిజాయితీ వెల్లివిరిసిన ఘటన చోటుచేసుకుంది. బద్వేల్ రోడ్డులో పొరపాటున 20 వేల రూపాయల నగదును పోగొట్టుకున్న వ్యక్తికి, పోలీసులు మరియు ఒక సామాన్య పౌరుడి చొరవతో ఆ సొమ్ము తిరిగి చేరింది. పట్టణంలోని మదీనా మసీదు వీధి 4వ లైనుకు చెందిన అమీర్ (టామీ) అనే వ్యక్తికి బద్వేల్ రోడ్డులో 20 వేల రూపాయల నగదు లభించింది. ఆ నగదును తన వద్దే ఉంచుకోకుండా, వెంటనే మైదుకూరు పోలీసు స్టేషన్‌కు చేరుకుని ఇన్స్పెక్టర్ కే. రమణ రెడ్డి కి అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు.

అపార్ట్‌మెంట్‌లలో

# అగ్నిమాపక డెమో డ్రిల్స్

- నాయుడుపేటలో భద్రతపై విస్తృత అవగాహన

అవని, సాయి బాలాజీ, మహాలక్ష్మీ అపార్ట్‌మెంట్‌లలో ప్రత్యేక కార్యక్రమాలు

ప్రమాద సమయంలో ప్రాణ--ఆస్తి రక్షణపై ప్రత్యక్ష ప్రదర్శనలు



**నాయుడుపేట, సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా నాయుడుపేటలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అపార్ట్‌మెంట్‌లలో నివసించే ప్రజలకు అగ్ని ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవని అపార్ట్‌మెంట్, సాయి బాలాజీ అపార్ట్‌మెంట్, మహాలక్ష్మీ అపార్ట్‌మెంట్‌లలో ప్రత్యేకంగా డెమో మరియు మాక్ డ్రిల్‌లు నిర్వహించడం జరిగింది. 1944 ఏప్రిల్ 14న జరిగిన



ముంబై పేలుడు ఘటనలో ప్రాణాలు అర్పించిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల భాగంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నాయుడుపేట అగ్నిమాపక అధికారి శ్రీ కే. సునీల్ ఆధ్వర్యంలో సిబ్బంది అపార్ట్‌మెంట్ వాసులకు అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను వివరించారు. ప్రమాదం సంభవించినప్పుడు ఎలా




స్పందించాలి, ప్రాణాలు మరియు ఆస్తులను ఎలా కాపాడుకోవాలి అనే అంశాలను ప్రాక్టికల్‌గా చూపించారు. మాక్ డ్రిల్ ద్వారా అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, భవనాల నుంచి సురక్షితంగా బయటకు వెళ్లే విధానం, ఫైర్ సేఫ్టీ పరికరాల వినియోగంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అపార్ట్‌మెంట్‌లలో చిన్న నిర్లక్ష్యాలు పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని సిబ్బంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ కే. సునీల్‌తో పాటు పి. హరి ప్రసాద్ (ఎల్ఎఫ్), జి. సుందరయ్య (ఎల్ఎఫ్), ఎం. మురళి (డీఓపీ), ఏ. సందీప్ (ఎఫ్ఎమ్), సిహెచ్. నాగరాజు (ఎఫ్ఎమ్), జి. పరశురామయ్య (ఎఫ్ఎమ్), కే. పోలయ్య (ఎఫ్ఎమ్), హెచ్. బాలాజీ (డీఓపీ) తదితర సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమాలు అపార్ట్‌మెంట్ వాసుల్లో భద్రతపై చైతన్యం పెంచుతూ, అత్యవసర పరిస్థితుల్లో సమయోచిత చర్యలు తీసుకునేలా మార్గదర్శనం చేస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

వేసవిలో

# తాగునీటి కష్టాలు రానీయొద్దు

కూడేరు పర్యటనలో కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశం



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** కూడేరు మండలంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ?క్షేత్రస్థాయి పరిశీలన కొర్రకోడు సమీపంలోని పీఏబీఆర్ డ్యాం, సత్యసాయి వాటర్ స్కీం, మరియు ఎన్ఎస్ఆర్డీడబ్ల్యూపీ యూనిట్లను కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ?డ్యాంలో ప్రస్తుతం ఉన్న నీటి మట్టం, తాగునీటి అవసరాలకు అందుబాటులో ఉన్న నిల్వలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే ఎండకాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, అందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ?సరఫరా వ్యవస్థ: నీటి లభ్యతతో పాటు, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేకుండా చూడటంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి రాకుండా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం మరియు ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకి వివరించారు.

# మౌలానాకు ఘన సత్కారం





**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం నాడు బహుజన రాజ్యాధికార జే.ఏ.సీ ఆధ్వర్యంలో ఆర్డిటి ఎస్ సి ఆర్ రెన్యువల్ కోసం పాదయాత్ర చేపట్టిన వారికి సహకరించిన మౌలానా నవాజ్ బియాబానీ చిష్తిఉల్ ఖాద్రీ కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్ల పల్లవి, మరియు జామియా మసీద్ ముత్తవల్లి కేఎం షకీల్ షఫీ హాజరయ్యారు.వారి చేతుల మీదుగా పాదయాత్ర చేపట్టిన వారికి ఆర్థికంగా సహకరించిన మౌలానా ను శాలువా కప్పి పూలమాలవేసి మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మూలాన మాట్లాడుతూ.....విద్య, వైద్యం, ఆరోగ్యం, దళిత, గిరిజన, మహిళాభివృద్ధి మరియు క్రీడా రంగాలలో ఆర్ డి టి సేవలు అందిస్తోందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పెద్ద ఎత్తున పోరాడడం, విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లడంతో ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరిస్తూ అనుమతులు ఇచ్చిందన్నారు

### బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ శాతం పెరిగేలా చూడాలన్నారు



**నాణ్యమైన విద్య ను అందించే దిశగా కృషి చేయాలి**

**మంచి పౌరులుగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి:**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**జిల్లాలో ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**జిల్లా విద్యాశాఖ అధికారి కెవియన్ కుమార్**



**తిరుపతి, సూర్య వాస్తవం :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ.. జిల్లాలో విద్యాశాఖ మంచి కార్యక్రమాలతో ముందుకెళుతుందని డ్రాప్ ఔట్ లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యాసనం అందించేలా ఉపాధ్యాయులందరూ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని ఆడిటోరియం నందు మన సంకల్పం విద్యా ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్, (+ఖీూచీ) ఫౌండేషనల్ లెటర్స్ న్యూమరసి, ఆర్వో ప్లాంట్ నిర్వహణ పై జిల్లాలోని హెచ్ఎం లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్..జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యసనం తో పాటు జిల్లాలో విద్యా శాఖమంచి కార్యక్రమాలలో ముందుకెళుతుందన్నారు మంత్రి ఎప్పటికప్పుడు విద్యాశాఖ పై అనేక సూచనలు ఇస్తున్నారని డ్రాప్ ఔట్ లేకుండా చూడడంతో పాటు నాణ్యమైన విద్య అభ్యసన అందించేది దిశగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో డ్రాప్ అవుట్స్ ఉన్న సుమారుగా 7,500 మంది ఉన్నారు వాళ్ళు చదువుకు దూరమై రేపు ఏమవుతారు అనేది ఉపాధ్యాయులు ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న అమ్మాయిలు జిల్లాలో 20, 23 శాతం మంది ఉన్నారని శిశు సంక్షేమ శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖలు కలిసికట్టుగా సమన్వయం చేసుకుంటే ఇలాంటి బాల్య వివాహాలను జరగకుండా చూడవచ్చు అన్నారు. పాఠశాలకు ప్రారంభానికి ఇంకా సమయం ఉంది కనుక బడి వీడు పిల్లలను బడిలో చేర్పించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులందరూ భారంగా కాకుండా బాధ్యతగా తీసుకొని విద్యార్థుల ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలనే తెలిపారు. జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో జరిగిన పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చాయని, రాబోయే సంవత్సరంలో కూడా జిల్లాను ముందంజలో ఉంచాలని తెలిపారు. అన్నారు. కావున ఉపాధ్యాయులు విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉండాలనే తెలిపారు. జిల్లాలో వెనుకబడి ఉన్న మండలాలలో కూడా మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాలైన కార్యక్రమాలు అమల్లో భాగంగా అపార ఐడి నమోదు, పరీక్ష పే చర్చ, రిజిస్ట్రేషన్ స్కూల్స్ రిస్ట్రక్చర్ మెగా పీటిఎం, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి విజయవాడ తీసుకువెళ్లే విషయంలో దాదాపు 3000 మందిని ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అన్ని కార్యక్రమాల్లో కూడా మన గౌరవ కలెక్టర్ యొక్క ఆదేశాలు, సూచనల మేరకు మనం చేస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో, రెండో స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరం 2026-27 విద్యా సంవత్సరానికి ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలి అనే పట్టుదలతో ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎన్రోల్మెంట్ కు సంబంధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నో అడ్మిషన్ బోర్డులు పెట్టేలా ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలన్నారు. గ్రామ స్థాయి వార్డు స్థాయిలో ఎన్విరాన్మెంట్ డ్రైవ్ పై డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని తెలిపారు. ప్రతి పిల్లవాడు కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఈ విద్యా సంవత్సరం మనం యాక్షన్ ప్లాన్ తీసుకోవాలి అని అన్నారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి వాళ్ళందరూ కూడా బడిలో చేరేలా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ లు సహకారం కూడా ఉండాలన్నారు. అందులో భాగంగానే మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సింగిల్ టీచర్ లను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. మీకు దగ్గరలో ఉన్న ప్రతి పాఠశాలలో కూడా ఎన్రోల్మెంట్ అయ్యేలా మౌత్ పబ్లిసిటీ ద్వారా తెలిసేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాల 'నో చైల్డ్ లెఫ్ట్ బిహైండ్' (చీశీ జష్ట్రఱశ్రీం శ్రీవట్ దీవష్ట్రఱఅం) అనే లక్ష్యంతో పని చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్స్ అందిస్తున్నామని ఆ కిట్స్ లో యూనిఫామ్, బుక్స్, సాక్స్ అదేవిధంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అన్ని రకాల స్టేషనరీ ఐటమ్స్ తో సహా బ్యాగులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ గారు మన విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులందరూ కూడా ముఖ్యంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ వంటి విషయాలపై ప్రాధాన్యత తీసుకొని మన జిల్లాను రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలబెట్టేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగణన 2027 స్వీయ గణన లో భాగంగా జిల్లా కలెక్టర్ డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ తో కలిసి స్వీయ గణన ( ఎలా నమోదు చేయాలి అనే విషయంపై ఉపాధ్యాయులందరికీ విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సి ఎం ఓ సురేష్ బాబు, ఎంఈఓలు, డిప్యూటీఈవో లు, జిల్లాలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



### ఈట్ స్ట్రీట్ ను ప్రారంభించిన

## ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్

**ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే ఆరణి.**

**ప్రజలు, యాత్రికుల అనుకూలంగా ఉంటుంది. కలెక్టర్ వెంకటేశ్వర్లు.**

**నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా చర్యలు. కమిషనర్ ఎన్. మౌర్య**

**తిరుపతి, సూర్య వాస్తవం:** నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కమిషనర్ ఎన్.మౌర్య గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు కోటి అరవై మూడు లక్షల రూపాయల నిధులతో 14 కంటైనర్లను ఏర్పాటు చేశామని



తెలిపారు. అన్ని రకాల ఆహార పదార్థాలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చామని ఆయన తెలిపారు. స్థానికులు , భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుపతిలో ప్రజలకు, యాత్రికులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా ఈట్ స్ట్రీట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రుచి, నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. కుటుంబం మొత్తం సరదాగా ఇక్కడకు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా నేషనల్ హెల్త్ మిషన్, నగరపాలక సంస్థ నిధులతో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. నాణ్యత, శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా కంటైనర్లు ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు. మే 1వ తేదీ నుండి అన్ని దుకాణలు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. నగర ప్రజలతో పాటు యాత్రికులు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో సెన్సస్ ఆపరేషన్స్‌కు పూర్తి స్థాయి సిద్ధత

### - జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ

**జిల్లా మొత్తం 42 చార్జ్‌లుగా విభజించి సమగ్ర వ్యవస్థ ఏర్పాటు**

**100% ఆన్‌లైన్ సెన్సస్ విధానం, మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ**

**మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (ఏప్రిల్ 16--30) అమలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి సూర్య వాస్తవం:** జిల్లాలో జరగబోయే 2026 -2027 సెన్సస్ ఆపరేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం మధ్యాహ్నం స్థానిక జిలా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 2026 -2027 సెన్సస్ కార్యక్రమంపై డీ ఆర్ ఓ నరసింహులు, మీడియా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 2026-27 సెన్సస్ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర స్థాయిలో సెన్సస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు చార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నారన్నారు. జిల్లాను మొత్తం 42 చార్జ్‌లుగా విభజించినట్లు, ఇందులో 36 మండలాలు, 5 మున్సిపాలిటీలు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రత్యేక చార్జ్‌గా ఏర్పాటు చేసినట్లు వివరించారు. సెన్సస్ నిర్వహణకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలో చార్జ్ ఆఫీసర్లకు మూడు రోజులపాటు సమగ్ర శిక్షణ, హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు చెప్పారు. ఈ నెల 23వ తేదీ నుండి ఎన్యూమరేటర్లకు తుది దశ శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈసారి సెన్సస్ ప్రత్యేకతగా 100% ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం ముఖ్యాంశమని తెలిపారు. ఎన్యూమరేటర్లకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ జరుగుతుందని, దీని వలన సమయం ఆదా కావడంతో పాటు డేటా సేకరణ ఖచ్చితత్వం పెరుగుతుందని చెప్పారు.దేశంలోనే మొదటిసారిగా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ విధానం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.